# పున్నామ నరకం

## —చివుకుల రామేశ్వర్




ఏడు పదుల వయోభారాన్ని మోస్తూ ఆ దారెంబడి ఒక చేతికర్ర పట్టుకుని వెళుతుంటాడు ఆ పెద్దాయన. ఆయన పేరు సుబ్బరామయ్య. అయితే ఆ పేటలో వారంతా 'తాసిల్దారు రామయ్య'గారంటారు.

వెనుక నుంచి చూస్తే మనిషి అన్ని ఏళ్ళవాడిలా కనిపించడు. మొదటినుంచీ కొన్ని నియమాలకు లోబడి తన జీవితాన్ని గడిపిన తాసిల్దారు రామయ్య శరీరంపై వయసుకు తగ్గ ముసలితనం నీడలు ఇంకా పడలేదు. రెవిన్యూ డిపార్టుమెంటులో ఎన్నో ఫైళ్ళు చూసేడేమో! ఎన్నో డ్రాఫ్టులు చూశాడేమో! 'చూపు కాస్త మందగించింద'ని ముక్కుపై జారే ఆ కళ్ళజోడు చెబుతుంది. జీవిత గమనంలో ఎన్నో మిట్టపల్లాలు అధిగమించిన సుబ్బరామయ్యకు ఈనాటి సర్కారు రోడ్లపై మిట్టపల్లాలు దాటటానికి చేతికర్ర 'ఊతం' కావాల్సి వచ్చింది.

ఆయన ఉండేది "రెవిన్యూ కాలని". పేరుకు

# ఆస్కార్ వద్దు

ఆస్కార్ అవార్డు పొందటం అంటూ జరిగితే జీవితం ధన్యమైపోయినట్టే. సినిమా ప్రపంచంతో సంబంధం ఉన్న ప్రతి వ్యక్తీ, రచయిత, దర్శకుడు, నటీ నటులు - ఇలా అందరూ ఆస్కార్ అవార్డు కోసమే కలలు కంటారు. అమెరికన్ చలనచిత్ర కళల, శాస్త్రాల ఆకాడమీ ఉత్తమ నటీనటులు, ఉత్తమ చలనచిత్రం ఉత్తమ సాంకేతికవర్గానికి ఇచ్చే అవార్డు ఆస్కార్. 1927 నుంచి ఈ అవార్డును ఇస్తున్నారు. ఆస్కార్ ప్రతిమ బరువు 7 పౌన్లు. పది అంగుళాల ఎత్తు ఉంటుంది. కంచుమీద బంగారం తాపడం చేస్తారు. ప్రతి సంవత్సరం హాలీవుడ్‌లో జరిగే ఉత్సవంలో ఆస్కార్ బహుమతులు ప్రకటించి అందజేస్తారు.

అంతా బానే వుందిగానీ, రచయితలు మాత్రం ఆస్కార్ అవార్డు వద్దంటున్నారట. ఆస్కార్ అవార్డు పొందటం, లేదా నామినేట్ అవడం రెండూ రచయితలకు ఆయుక్షీణాన్ని కలుగజేస్తున్నాయట.

ఇంతకీ అసలు సంగతేంటంటే బ్రిటీషు



మెడికల్ జర్నల్‌లో ఈ మధ్య ఓ పరిశోధనాత్మక వ్యాసం అచ్చయింది. దీనిని రాసిన ప్రొఫెసర్ జార్జ్ డేమస్మిత్ ఓ ఆసక్తికరమైన విషయాన్ని తెలియజేశారు. ఆయన చెప్పేదేంటంటే ఆస్కార్ అవార్డు పొందిన చిత్రాలకు కథ, మాటలు సమకూర్చిన రచయితలు, లేదా నామినేట్ అయినవారు మిగతా వారితో పోల్చితే కనీసం 36 సంవత్సరాలు ముందుగా చనిపోతున్నారట. అంటే ఆస్కార్ అవార్డు వీరికి ఆయుక్షీణానికి దారితీస్తోందన్న మాట.

చాలామంది ఇందులో ఎటువంటి సత్యం లేదని వాదిస్తున్న జార్జి డేమస్మిత్ మాత్రం తన పరిశోధన పూర్తిగా సహేతుకమైనదేనని అంటున్నాడు.

ఆస్కార్ అవార్డు పొందిన లేదా నామినేట్ అయిన ఎనిమిది వందల యాభై మంది స్క్రీన్ రైటర్ల జీవితాలను పరిశీలించిన మీదట జార్జి ఈ నిర్ణయానికి వచ్చారు. ఆస్కార్ అవార్డు పొందిన వెంటనే చనిపోయినా మాకిష్టమేకానీ ఆయుక్షీణమని అవార్డును వదులుకోలేము అంటున్నారు కొందరు రచయితలు. వీరి వాదనలోనూ నిజం ఉంది కదూ!

**- శివ**

రెవిన్యూ కాలనీయేకానీ, అది ఒకప్పటిమాట. తాసిల్దారు సుబ్బరామయ్య తన డిపార్టుమెంటు అధికారులతో పోట్లాడి డిపార్టుమెంటు ఉద్యోగుల కొరకు ఆ కాలని సాధించాడు. సాధించినా, ఏ కొద్దిమందో ఆ ఏరియాలో ఇళ్ళు కట్టుకున్నారు. కొంతమంది స్థలాలు అమ్ముకుపోయారు. ఇప్పుడు అంటే, ఇరవైయేళ్ళ తరువాత, ఆ ఏరియా చాలా మారిపోయింది. అది మంచి 'రెవిన్యూ' వచ్చేవారి 'కాలనీ' అయింది. అక్కడ అన్నీ భవంతులే వెలిశాయి. ఆ మధ్యలో ఉన్నది ఆ ఏరియాకు దిష్టిబొమ్మలా సుబ్బరామయ్య పెంకుటిల్లు.

నెమ్మదిగా వెళుతున్న సుబ్బరామయ్య తన ఇంటిదగ్గర ఆగి 'సావిత్రీ, సావిత్రీ' అంటూ పిలిచాడు.

'ఆ వస్తున్నా' అంటూ బయటకువచ్చి తలుపు తీసింది ఓ వృద్ధురాలు. ఆవిడ సుబ్బరామయ్య సహధర్మచారిణి. పచ్చటి మొహం, రూపాయంత ఎర్రటి బొట్టు, నెత్తిన తెల్లని ముగ్గుబుట్టలా జుట్టు, జీవితాన్ని ఇంక మోయలేనట్లు అలసినట్లు కనిపించే ఆ ఇల్లాలి పేరే 'సావిత్రి'.

సుబ్బరామయ్య భుజాన కండువా తీసి వంకెన తగిల్చి

"సావిత్రీ కాసిని మంచితీర్థం ఇస్తావా" అన్నాడు.

"ఆ తెస్తున్నా' అంటూ ప్రశ్నార్థకంగా ఆయనవైపు చూసి లోపలికెళ్ళింది.

భార్య చూసిన చూపులకు సుబ్బరామయ్య నీరసంగా నవ్వుకున్నాడు.

మంచి నీళ్ళ గ్లాసు చేతకిస్తూ,

"ఏమండీ వాడేమయినా మాట్లాడాడా?" అనడిగింది.

"లేదు సావిత్రీ షరా మామూలే! నీక్కావలసింది మాట్లాడలేదు. కోడలు, బాబు భరత్ బావున్నారట. డబ్బు పంపుతున్నానంటూ ఫోన్ పెట్టేశాడు" అన్నాడు భారంగా.

"ఔన్లెండి, వాడికెన్ని పనులో! పిచ్చికుంక పదేళ్లయింది వాడిని చూసి. వాళ్ళెక్కడున్నా ఆరోగ్యంగా క్షేమంగా ఉంటే చాలు" అనుకుంటూ లోనికెళ్ళిపోయింది.

భార్య వెళ్ళినవైపే చూస్తూ వాలుకుర్చీలో విశ్రమించటానికుపక్రమించాడు సుబ్బరామయ్య. కనులు మూసుకుంటే జోరీగల్లా ఎడతెగని ఆలోచనలు ముసురుకున్నాయి. కనులు తెరచి చూస్తే ఎదురుగా గోడపై తన పెద్దకొడుకు రాజశేఖర్, కోడలు జ్యోతి, మనవడు భరత్‌లతో లామినేటెడ్ ఫొటో కనిపించింది. శేఖర్ వీడియో కేసెట్ పంపించి "నాన్నా మేం రాకపోతే ఏం? ఎటువంటి బాధ లేకుండా మమ్మల్ని ఎప్పుడు కావాలంటే అప్పుడు వీడియో కేసెట్‌వేసి చూసుకోండి" అని రాశాడు. ఆ ఫొటో చూస్తూనే సుబ్బరామయ్య ఒక్కసారిగా గతంలోకి వెళ్ళిపోయాడు.

* * *

సుబ్బరామయ్య రెవిన్యూ ఇనస్పెక్టరుగా తన జీవితాన్ని ప్రారంభించి ఉద్యోగానికే అంకితమయిన వ్యక్తి. ఆ రోజుల్లో రెవిన్యూ ఇనస్పెక్టరుగా నీతి నిజాయితీగా ఉండటం చాలా కష్టంగా ఉండేది. ఆఖరుకు మునసబు, కరణాల ఇళ్ళలో కాఫీ తీసుకోవటానికి కూడా సంకోచించేవాడు. ఇంటి నుంచి బంట్రోతు పోతురాజు కారేజీ తీసుకు వస్తే భోంచేసేవాడు. లేకపోతే గ్రామాధికార్ల ఆహ్వానాన్ని మృదువుగా తిరస్కరించేవాడు.

సుబ్బరామయ్య కీర్తిప్రతిష్ఠలు ఆయన నిజాయితీ పై అధికార్ల వరకూ చేరి అతనికి పదోన్నతిని కలిగించి ఆయనను 'తాసిల్దారు'గా చేశాయి. పుట్టిన నలుగురు పిల్లల్లో ఇద్దరు మగపిల్లలు తరువాత ఆడపిల్లలు.

సుబ్బరామయ్య భార్య 'సావిత్రి' అతనికి తగ్గ ఇల్లాలే.

భర్త ఇచ్చే జీతంతో గుంభనగా సంసారాన్ని లాక్కొచ్చి మగపిల్లలను చదివించటానికి, ఆడపిల్లల వివాహానికి డబ్బు పొదుపు చేసింది.

పెద్దవాడు రాజశేఖర్, రెండోవాడు గోపీ చందు. రాజశేఖర్ చదువులో ఫస్టుగా వచ్చే వాడు. వాడి చదువు విషయంలో సుబ్బ రామయ్యకు మరచిపోలేని సంఘటనలు జరిగాయి.

రాజశేఖర్ ఇంటర్ ఫస్టు మార్కుల్తో పాసయిన రోజది. అప్పటికింకా ఈ ప్రవేశ పరీక్షలు లేవు. నూటికి తొంభయి శాతంతో పాసయిన రాజశేఖర్ ఇంజనీరింగు చదవాలని అడిగాడు. సుబ్బరామయ్య గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. ఇంజనీరింగు చదువంటే మాటలా! ఎంత లేదన్నా నాలుగు సంవత్సరాలకు ఓ పాతిక ముప్పయి వేలన్నా ఖర్చయ్యేది ఆ రోజుల్లో. రేపో మాపో పెళ్ళి చేయాల్సిన ఇద్దరాడపిల్లలున్నారు. ఉన్న ప్రావిడెంటు ఫండు పిల్లల పెండ్లికి, సావిత్రి పొదుపు చేసింది వాడి చదువుకు చాలుతుందా, అనుకుని అదే విషయం వాడితో చెబితే రాజశేఖర్ ఏడ్చి గొడవచేశాడు. ఆఖరుకు సావిత్రి తన మెడలో పుస్తెలు అమ్మి చదివిస్తానంది. తల్లికొడుకులు ఒకటయినప్పుడు ఏమీ చేసేది లేక

'సరే' నన్నాడు సుబ్బరామయ్య. రాజశేఖర్ ఇంజనీరింగ్ ఫస్టొచ్చి విదేశాల్లో స్కాలర్‌షిప్పుతో చదివి అక్కడే ఉద్యోగం సంపాదించాడు. పెళ్ళవగానే భార్యతో అక్కడే 'సెటిల్' అయ్యాడు. వాడు వెళ్ళి సరిగ్గా పదేళ్ళు. రానూ పోనూ చార్జీలు లక్షరూపాయలవుతాయని తన రెండో కూతురు 'గాయత్రి' హఠాత్తుగా చనిపోయినప్పుడు కూడా ఓ 'కండోలెన్స్ మెసేజి' ఇచ్చి రానుకూడా రాలేదు. సుబ్బరామయ్య గుండెను రాయి చేసుకున్నాడు. గర్భశోకంతో సావిత్రి గుండె బద్దలయింది. పెద్దకూతురు తనవద్దకు వచ్చి ఉండమన్నా ''మీ నాన్నను వదిలి ఎలా రానమ్మా' అని సర్ది చెప్పింది.

ఇలా ఆలోచనల్లో పడ్డ సుబ్బరామయ్య ఆలోచన్లను భగ్నం చేస్తూ,

"చందు వచ్చి వెళ్ళాడండి'' అన్నది సావిత్రి.

'ఎందుకో,' అన్నట్లు మొహం పెట్టాడు సుబ్బరామయ్య.

"ఆ ఏముందీ మామూలే, వాడికి ఓ ఏభయివేలయినా సర్దమన్నాడు. అవిస్తే కానీ మన మొహం చూడడట, పోనీ ఇవ్వకూడదూ!''

సుబ్బరామయ్య కోపం దిగమింగుకుంటూ "సావిత్రీ నీకెన్నిసార్లు చెప్పాలి. నా దగ్గరేముందని. ప్రావిడెంటు ఫండులో సగం పెద్దదాని పెళ్ళికి, సగం గాయత్రి జబ్బుకే సరిపోయె.''

"అదికాదు, పెద్దవాడు పంపిన డబ్బులున్నాయిగా, అవి కావాలిట'' అన్నది సావిత్రి.

"ఆ డబ్బులు పంపడానికి నేనెవడిని? అది వాడి కష్టార్జితం. అయినా వీడికేం రోగం. హాయిగా ఆరువేల జీతం, బంగళా అన్నీ ఉన్నాయిగా!. ఛ ఛ వీళ్ళు పిల్లలా? నా పాలిట శత్రువులయ్యారు!'' అన్నాడు విసుగ్గా.

"అలా అనకండి. వాడు మనల్నడక్కుండా ఎవరినడుగుతాడు. చిన్న వెధవ, కోపంతో ఇంటికి రానని చెప్పి మరీ వెళ్ళాడు'' అంటూ కన్నీళ్ళు పెట్టుకుంది సావిత్రి.

భార్యను సముదాయిస్తూ,

"సావిత్రీ బాధపడకు ఇటు చూడు, "అడ్డాల్లో బిడ్డలు కానీ గడ్డాలు, మీసాలొచ్చిన తరువాత వారు మన బిడ్డలు కాదే, ఈ చందూ కోసం ఎన్ని బాధలు పడ్డానో నీకు తెలుసుగా! ఆ రోజు మనపై దయతలచి రాణీగారు ఉద్యోగం ఇవ్వకపోతే వీడికసలు ఉద్యోగం వచ్చేదా?''

అంటూ సుబ్బరామయ్య జమ్ములపాలెం రాణీగారిని గుర్తు చేసుకున్నాడు.

తాను తాసిల్దారుగా చేసినప్పుడు రాణీగారికి లాండు సీలింగ్‌లో చాలా పొలం పోయింది. రాణీగారు ఒక బాల్య వితంతువు. భర్త జమీందారుగా వైభోగాలను భవించి తాగుడుకు బానిసై చనిపోయాడు. ఆవిడ జీవితాన్ని ధార్మిక కార్యాలకే వెచ్చిస్తూ మిగిలిన ఆస్తిని అమ్మి పదిమందికి జీవనాధారాన్ని కల్పించ టానికి ఓ చక్కెర ఫ్యాక్టరీని కూడా స్థాపిం చింది. ఆవిడ దానధర్మాలెక్కువ చేసేదని పేరు. ఆవిడ పేరున ఓ కాలేజీ, ఓ అనాథ శరణాలయం ఇంకా ఎన్నో ప్రజోపయోగకరమైన సంస్థలు వెలిశాయి.

ఏ ఇతర సహాయం లేకుండానే ఆ సంస్థలకు ఆదాయం వచ్చేవిధంగా కొంత ఆస్తులను రాసిచ్చిందామె. అటువంటి ఆవిడకు తాసిల్దారు రామయ్య భూపరిమితిచట్టం కింద నోటీసు ఇవ్వవలసి వచ్చింది.

ఆవిడ తాలూకు జనం వచ్చి సుబ్బరామయ్యను ఎంతో ప్రలోభపెట్టారు.

ఆవిడే స్వయంగా వచ్చినప్పుడు సుబ్బరామయ్య ఆశ్చర్యపోయాడు.

ఆవిడ గూర్చి ఎంతో గొప్పగా ఊహించుకున్న ఆయనకు ఆవిడ నిరాడంబర స్వరూపం చూసి చకితుడయ్యాడు. ఆవిడ అభ్యర్థనను కాదనలేకపోయాడు.


రాణీగారి ఆస్తులను భూపరిమితిచట్టం నుండి కొంతవరకూ మినహాయింపు పొందేట్లుగా కలక్టరుతో చెప్పి చేశాడు.

రాణీగారు అందుకు కృతజ్ఞతగా ఇవ్వబోయిన బహుమానాలను మృదువుగా తిరస్కరించాడు.

అయినా వదలకుండా తన ఇంటికి వచ్చి అప్పటికే చదువబ్బకుండా జులాయిగా తిరుగుతున్న తన రెండో కొడుకు గోపీచందుకు తన షుగర్ ఫ్యాక్టరీలో ఉద్యోగం ఇప్పించి వాడికి భవిషత్తులో ఇబ్బంది రాకుండా షుగర్ టెక్నాలజీలో ఉత్తీర్ణుడయ్యేట్లు చేసి వాడు జీవితంలో స్థిరపడేట్లు చేసింది.

ఆలోచనల ప్రవాహం అంతులేకుండా సాగిపోతున్న సుబ్బరామయ్యకు గేటు చప్పుడు వినిపించింది 'కీచు'మంటూ.

గోపీచందు గేట్లోంచి రావటం కనిపించింది.




కొడుకును చూసిన సుబ్బరామయ్యకు కోపం ఉవ్వెత్తున లేచింది. అయినా అణచిపెట్టుకున్నాడు.

"అమ్మ అన్నీ చెప్పిందనుకుంటాను'' అన్నాడు రాగానే.

"అన్నీ చెప్పిందిరా, నీకు ముందరే చెప్పాను. శేఖర్ డబ్బు ఇవ్వటానికి నేనెవర్ని?' అన్నాడు సుబ్బరామయ్య ముక్తసరిగా.

''అదేమిటి నాన్నా మీరలాగంటారు? అవసరమొచ్చి నాకిచ్చారంటే మీ మాట కాదంటాడా అన్నయ్య?' అన్నాడు చందు.

"ఒరేయ్ చందూ, నీవు సంపాదించుకుంటున్నావు, నీ అన్నయ్యను నీవు అడిగి తీసుకుంటే బావుంటుంది'' అన్నాడు సుబ్బరామయ్య.

"అడగచ్చు కానీ, అన్నయ్య సంగతి నాకు బాగా తెలుసు. ఆయనకూ డబ్బుకూ ఎంత లంకె ఉందో, చెల్లాయి చనిపోయినప్పుడు డబ్బు దండగ అవుతుందని రావడం మానేశాడుగా! అయినా మీరుండగా ఆయన్నడిగే అవసరం నాకేంటీ? ఒకవేళ ఆయన డబ్బివ్వటం మీకిష్టం లేకపోతే, ఈ ఇల్లుందిగా, అమ్మేసి నా భాగం నాకివ్వండి'' అన్నాడు నిక్కచ్చిగా.

సుబ్బరామయ్య కోపం నషాళానికెక్కింది.

"అవున్రా నీ భాగం నీకివ్వాలనే ఆలోచన నాకిన్నాళ్ళూ రాలేదురా, ఇదుగో ఆఖరిసారిగా చెబుతున్నా, జాగ్రత్తగా విను. నీ భాగం అన్నావే అది నీకెప్పుడో ముట్టింది. అదే నీ ఉద్యోగం రూపంలో! ఇక ఈ ఇంట్లో భాగం అంటావా, ఈ ఇల్లు నా స్వార్జితం, ఇది నా ఇష్టం వచ్చినట్లు చేసుకోవచ్చు. ఈ ఇల్లు ఎవరికిస్తానో నీకనవసరం,'' అన్నాడు ఆయాసపడుతూ.

"ఏమండీ'' అన్నది అప్పుడే ఇంట్లోంచి బయటకు వచ్చి అంతా విన్న సావిత్రి.

"అవును సావిత్రీ, ఈ వయసులో తల్లితండ్రుల్ని ప్రేమతో ఆదరిం చాల్సినవాళ్ళు స్వార్థంతో తల్లి తండ్రుల దగ్గర్నుంచి ఎప్పుడూ ఏదో ఒకటి ఆశించటం తప్ప, ఒక్కసారయినా మన ఆరోగ్యం గూర్చి ఎప్పుడైనా అడిగారా? ఏం తింటున్నామో. అడిగారా? వాడికి వాడు అమెరికా నుంచి వీడియో కాసెట్లు పంపి వాటిలో వాడిని వాడి కుటుంబాన్ని చూసి తృప్తిపడ మంటాడా? వీడు వచ్చిన ప్పుడల్లా డబ్బు గూర్చే అడుగుతాడా! ఆఖ రుకు మనం ఉంటున్న ఇల్లు అమ్మేసి వాడి భాగం పంచ మంటాడా!''

"వీళ్ళు పిల్లలు కాదు సావిత్రీ, ఈ భూమి మీదే నాలాటి తండ్రులకు నరకం చూపించే రాక్షసులు...'' అంటూ అయాసంతో పడిపోయాడు సుబ్బరామయ్య. *